సైనికుల త్యాగం వెలకట్టలేనిది

సిద్దిపేటలో నిర్వహించిన తిరంగా రన్‌లో పాల్గొన్న పట్టణ వాసులు

సిద్దిపేట, మే 20: దేశ రక్షణకు సరిహద్దుల్లో కాపలా కాస్తున్న మన సైనికుల త్యాగం ఎంతో గొప్పదని సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నునిగని రాజు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ విజయం సాధించినందుకు మన సైన్యానికి మద్దతుగా మంగళవారం సిద్దిపేట పట్టణంలోని రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరంగా రన్ నిర్వహించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో తిరంగా రన్ ప్రారంభమై పాత బస్టాండు మీదుగా డిగ్రీ కళాశాల మైదానం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా నునిగని రాజు మాట్లాడుతూ.. పహల్గంలో ముష్కరులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి 26 మందిని పొట్టన పెట్టుకున్నారని, దానికి ప్రతిగా భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ఉగ్రవాదులను హతమార్చరని అన్నారు. సైనికులకు ప్రతిఒక్కరూ కృతజ్ఞతగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాపురెడ్డి, నారాయణరెడ్డి, హరి కృష్ణ ,రమేశ్, శ్రావణ్, జీవన్, లింగారెడ్డి, రాజిరెడ్డి, నరసింహులు, చంద్రశేఖర్, మధుసూదన్‌రెడ్డి, అశోక్, జగదీశ్,రవి, వీరన్న, అమరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, పండరి, విజయ్, రమేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

జగదేవ్‌పూర్, మే 20: అనారోగ్య సమస్యలతో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన వారు సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని చాట్లపల్లికి చెందిన బోగర్ల ఈదులుకు రూ.30వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావ్యదుర్గయ్య, అజ్జల్ ఖాన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన డీవైఎస్‌వో

కలెక్టర్‌ను కలిసిన నూతన డీవైఎస్‌వో వెంకటనర్సయ్య

సిద్దిపేట, మే 20: సిద్దిపేట జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారిగా నియమితులైన జంగపల్లి వెంకటనర్సయ్య మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మనుచౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కన్నపేట మండలం గౌరవెల్లి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వెంకటనర్సయ్యను జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారిగా నియమిస్తూ సోమవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. డీవైఎస్‌వో బాధ్యతలు చేపట్టిన జంగపల్లి వెంకటనర్సయ్య మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్ సహకారంతో జిల్లాలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

హరితసేనను బలోపేతం చేయాలి

రాఘవేందర్ యాదవ్‌ను సన్మానిస్తున్న జిల్లా ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావు

గజ్వేల్, మే 20: హరితసేన కార్యక్రమాన్ని బలోపేతం చేసే దిశగా హరిత సైనికులు పని చేయాలని గ్రీన్ ఇండియా కో ఫౌండర్, హరితసేన రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్ అన్నారు. హరితసేన జిల్లా ఇన్‌చార్జి చెప్యాల రాజేశ్వర్‌రావు మంగళవారం జిల్లా హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో మొక్కలు నాటే కార్యక్రమంలో అన్నివర్గాల వారిని భాగస్వామ్యం చేస్తున్నందుకు అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని మొక్కలు నాటించి కేసీఆర్ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో హరితసేన రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీశ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హన్‌మాన్ యజ్ఞం

మద్దూరు: పూర్ణాహుతిలో పాల్గొన్న స్వాములు

చేర్యాల: ఆకునూరులో హనుమాన్ శోభాయాత్ర

మద్దూరు(ధూళిమిట్ట), మే 20: మద్దూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో హన్‌మాన్‌మాల ధారులు మంగళవారం హన్‌మాన్ యజ్ఞాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, నవగ్రహ పూజ, మన్యసూక్త పారాయణం, పూర్ణాహుతి, అంజనేయ స్వామికి చందనాభిషేకం, భజన తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

చేర్యాల, మే 20: మండలంలోని ఆకునూరులో మంగళవారం హనుమాన్ మాలధారుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ప్రతి వార్డు నుంచి హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. జైశ్రీరాం, జై హనుమాన్ నినాదాలు మార్మోగాయి. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

ముగింపు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీఈవో

సిద్దిపేట అర్బన్, మే 20: విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మిట్టపల్లి గ్రామ శివారులోని కేజీబీవీలో జిల్లాలోని 23 కేజీబీవీల నుండి 173 మంది విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు యోగా, ఎక్సర్‌సైజ్, స్పోకెన్ ఇంగ్లిష్, మ్యూజిక్, వేదిక్ మాథ్స్, ఆర్ట్, క్రాఫ్ట్, కంప్యూటర్, డ్యాన్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కేజీబీవీ ప్రిన్సిపాల్ అర్షియా, ఇతర ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

నాలుగో విడత సామాజిక తనిఖీ

నారాయణరావుపేట, మే 20 : నారాయణరావుపేటలో మంగళవారం అడిషనల్ డీఆర్‌డీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సర కాలంలో 2 కోట్ల 28 లక్షల పనులు జరిగాయని తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలో భాగంగా రూ. 7వేల జరిమానా విధించగా, రూ.4 వేలు రికవరీ అయ్యాయని తెలిపారు. ఏపీడీ శ్రీనివాస్, శివాజీ, క్యూసీ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీరాములు, ఏపీవో శివకుమార్, ఎంపీవో శ్రీనివాస్, అధికారులు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

కోహెడ: కొనుగోలు కేంద్రం సిబ్బందితో మాట్లాడుతున్న గరిమా అగర్వాల్

మద్దూరు: ధూళిమిట్టలో వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

కోహెడ, మే 20: మండలంలోని నాగసముద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సందర్శించి కొనుగోళ్లపై ఆరాతీశారు. రైతులకు డబ్బుల చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేగంగా ధాన్యం సేకరణ పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం సముద్రాల గ్రామంలో ఇన్నోవేషన్ పార్కును ఆమె సందర్శించారు. ఈ పార్కులో మోతుక ఆకులతో పేపర్ ప్లేట్స్ తయారీ, జ్యూట్ బ్యాగుల శిక్షణ ఇచ్చి తయా రీ, వేస్ట్ పేపర్‌తో పెన్సిల్ పెన్నుల తయారీ, వేస్ట్ బ్యాగ్‌తో టీ షర్ట్ , టైల్స్ , చైర్ తయారు చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఇక్కడికి మరికొన్ని స్టార్టప్ కంపెనీలు వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమేశ్, డీఆర్‌డీఏ పీడీ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై డీఎం ప్రవీణ్, పీఆర్‌డీజీ మహేశ్, మిషన్ భగీరథ డీఈ కె.శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్, ఇన్‌చార్జి తహశీల్దార్ దేవేంద్ర, ఎంపీవో శోభ, ఏపీఎం బి.తిరుపతి, ఏపీవో రంగనాయక్, పంచాయతీ కార్యదర్శులు, వీవో ప్రెసిడెంట్, వీఏవోలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ

మద్దూరు(ధూళిమిట్ట), మే 20: ధూళిమిట్ట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణలో తీవ్ర జాప్యం జరగడంతో ధూళిమిట్ట తహసీల్దార్ సింహాచలం మధుసూదన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నాలుగు రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శిస్తున్నారు. ప్రతిరోజు గంటల తరబడి అక్కడే ఉండి కాంటాలు పెట్టించి, కొనుగోళ్లను వేగవంతం చేశారు. హమాలీలతో తహసీల్దార్ ప్రత్యేకంగా మాట్లాడి కొనుగోళ్లు ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నారు. మిల్లర్లతో మాట్లాడి ప్రతి రోజు లారీల లోడ్‌లు వెళ్లేలా తహసీల్దార్ కృషిచేశారు. దీంతో ధూళిమిట్ట కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. వర్షాలు రాక ముందే కొనుగోళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ మధుసూదన్ తెలిపారు. తహసీల్దార్ ప్రత్యేక చొరవతో ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తవుతున్నట్లు పలువురు రైతులు తెలిపారు.

వేగంగా ధాన్యం కొనాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్

గజ్వేల్, మే 20: గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, ఏఎంసీ కార్యదర్శి జాన్‌వెస్లీ సందర్శించి కొనుగోలు వివరాలను పీఏసీఎస్ సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ వేగిరం చేయాలన్నారు.

ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడుకోవాలి

- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

ఈకప్‌లపై అవగాహన కల్పిస్తున్న గరిమా అగర్వాల్ తదితరులు

హుస్నాబాద్ టౌన్, మే 20: ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు నెలసరి సమయంలో మహిళలు తప్పక మెన్‌స్ట్రుమెన్ కప్‌లను ఉపయోగించాలని జిల్లాఅదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. మంగళవాకం హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్‌లో రుతు ప్రేమపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రుతుక్రమం సమయంలో మహిళలు ఉపయోగించే ప్యాడ్స్ మట్టిలో కలవడానికి 800 ఏండ్లు పడుతుందని, దీనివల్ల మట్టి, నీటి కలుషితం అవుతుందని చెప్పారు. పర్యావరణానికి హాని కల్గించే ఇలాంటి ప్యాడ్‌లను వదిలేసి, మనం అందించే మెన్‌స్ట్రుమెన్ కప్‌లను దాదాపు పదేండ్లు ఉపయోగించవచ్చని సూచించారు. దీనివల్ల ఆరోగ్యానికి మేలు జరగడంతో పాటు పర్యావరణానికి మేలుచేసిన వారమవుతామని ఆమె వివరించారు. స్వచ్ఛభారత్ అమలులో దక్షిణభారత్‌లో హుస్నాబాద్‌కు మంచిపేరు వచ్చిందని, ఇందులో కూడా ముందుండాలని ఆకాంక్షిస్తున్నట్లు గరిమా అగర్వాల్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, డీపీవో దేవకి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, కమిషనర్ టి.మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొంకట నళినిదేవి, మెప్మా కోఆర్డినేటర్ సంతోషిని, సీడీపీవో జయమ్మ, మెప్మా ఆర్పీలు, ఆశ కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పోతారం(ఎస్)లో ఉపాధి కూలీలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అపరిచితులతో జాగ్రత్త

హుస్నాబాద్ రూరల్, మే 20: సైబర్ నేరాలు, మహిళల రక్షణ కోసం తెచ్చిన చట్టాలపై మంగళవారం మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు హుస్నాబాద్ పోలీసులు అవగాహన కల్పించారు. వాట్సాప్‌లో అపరిచితులు పంపే లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, బ్యాంకు అధికారుల మంటూ ఎవరైనా కాల్ చేసి మీ ఖాతా వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళల పట్ల ఎవరైనా వేధింపులకు పాల్పడితే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్ బృందం సభ్యులు సదయ్య, ప్రశాంతి, స్వప్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా అమలు చేయాలి

మాట్లాడుతున్న వేణు

గజ్వేల్, మే 20: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేసి లబ్ధిదారులకు ఆర్థికసాయం అందించాలని డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం అమలుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల జారీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. జాబ్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని, పని ప్రదేశాల్లో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు పేరుతో ఉపాధి హామీ చట్టానికి విరుద్ధంగా జాబ్ కార్డుల్లో పేర్ల నమోదు, కొత్త కార్డుల జారీని నిలిపివేయడమంటే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నట్లేనారు. నారాయణ, అరుణ్ పాల్గొన్నారు.

సాంకేతికతను జోడించి బోధన చేయాలి

మద్దూరు: మాట్లాడుతున్న ఎంఈవో మీనాంజనేయులు

మద్దూరు(ధూళిమిట్ట), మే 20: సాంకేతికతను జోడించి విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని మద్దూరు, ధూళిమిట్ట మండలాల విద్యాశాఖ అధికారులు వరదరాజు, మీనాంజనేయులు అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యపై మక్కువ కలిగే విధంగా సాంకేతిక అంశాలను జోడించి విద్యను బోధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులలో గుణాత్మక మార్పు తేవాలి

కొమురవెల్లి, మే 20: విద్యార్థులలో గుణాత్మక మార్పు తేవాలని కొమురవెల్లి ఎంఈవో రమేశ్ అన్నారు. మంగళవారం కొమురవెల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్, ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణను ప్రారంభించారు. ఎంఈ వో మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా తాను మారాలన్నారు. శిక్షణలో ఎల్ఎఫ్ఎల్, ఎస్‌జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమురవెల్లి: మాట్లాడుతున్న ఎంఈవో రమేశ్

మెప్మాలో అవినీతిపై విచారణ

గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలో విచారణలో పాల్గొన్న అధికారులు

గజ్వేల్, మే 20: మెప్మాలో జరిగిన అవినీతిపై అధికారులు మంగళవారం ఐదు మహిళా సంఘాల సభ్యుల ద్వారా వివరాలు సేకరించారు. ఇప్పటికే మూడు సంఘాల ద్వారా వివరాలు తీసుకున్న అధికారులు, మరో ఐదు సంఘాల సభ్యుల నుంచి వివరాలు తీసుకున్నారు. మొత్తం ఎనిమిది సంఘాల్లో అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది. విచారణాధికారులు జిల్లా అడిట్ అధికారి జయశ్రీ, మెప్మా పీడీ హనుమంతరెడ్డి, కమిషనర్ నర్సయ్య మంగళవారం యూనియన్ బ్యాంకు, ఎస్‌బీఐ బ్యాంకుల్లో రికార్డులను పరిశీలించగా, విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. మహిళా సంఘం సభ్యులు ప్రతినెలా పొదుపు చేసుకున్న డబ్బులను మెప్మా అధికారులు కాజేసినట్లు గుర్తించారు. వీరికి బ్యాంకు అధికారులు సహకరించారనే అనుమానాలు వ్యక్తం చేశారు. పూర్తి విచారణ అనంతరం నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని విచారణ అధికారులు తెలిపారు.

ఇసుక లారీబోల్తా..తప్పిన ప్రమాదం

- హుస్నాబాద్ బస్టాండ్ ఎదుట ఘటన

హుస్నాబాద్ టౌన్, మే 20: హుస్నాబాద్ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా సోమవారం అర్ధరాత్రి రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి డివైడర్‌ను ఢీకొని ఉనుక లారీ బోల్తాపడింది. భూపాల్‌పల్లి జిల్లా పరకాల నుంచి సంగారెడ్డికి వెళ్తుండగా హుస్నాబాద్ బస్టాండ్ ఎదురుగా డివైడర్‌ను ఢీకొట్టిన లారీ దుకాణాల ముందు బోల్తా పడింది. లారీ దుకాణాల్లోకి దూసుకుపోతే ప్రాణ, ఆస్తినష్టం భారీగా జరిగి ఉండేదని, డ్రైవర్ చాకచక్యం వల్ల పెను ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత సదరు లారీలోని ఉనుకను మరోలారీలోకి లోడ్‌చేయించి, బోల్తాపడిన లారీని జేసీబీ సహాయంతో అక్కడి నుంచి తరలించారు.

కల్యాణం.. కమనీయం



వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న చినజీయర్ స్వామి

కల్యాణానికి తరలివచ్చిన భక్త జనవాహిని

- నేత్రపర్వంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం
- చినజీయర్ స్వామి పర్యవేక్షణలో స్వర్ణోత్సవాలు
- ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు తీర్థ ప్రసాదాన్ని అందిస్తున్న చినజీయర్‌స్వామి

సిద్దిపేట టౌన్, మే 20: సిద్దిపేట మోహినిపురా వేంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణోత్సవ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భూనీల సమేత వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం చినజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కమనీయంగా జరిగింది. మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపీ రఘునందన్ దంపతులు, వందలాది మంది భక్తులు కల్యాణ ఘట్టాన్ని తిలకించి పరవశించారు. చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీనివాస ధ్యాన మందిరంలో జరిగిన తీర్థగోష్ఠిలో హరీశ్‌రావు పాల్గొన్నారు. జీయర్ స్వామి హరీశ్‌రావుకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శోభాయమానంగా పల్లకీ సేవ నిర్వహించారు.

దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ మంజూరు

గజ్వేల్, మే 20: గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ మంజూరైందని కళాశాల ప్రిన్సిపల్ అనిత అబ్రహం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సిద్దిపేట డిగ్రీ కళాశాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు గజ్వేల్ మహిళా కళాశాలలోనే సమస్యలను నివృత్తి చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ట్రాన్స్‌కో అధికారుల ఫోన్ నంబర్ల మార్పు

చేర్యాల, మే 20: ట్రాన్స్‌కో చేర్యాల సబ్ డివిజన్ ఏడీ, ఏఈల ఫోన్ నంబర్లు మారాయని ఏడీ వెంకట్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కొన్నేండ్లుగా ఉన్న ఫోన్ నంబర్లను రద్దు చేస్తూ నూతనంగా నంబర్ల కేటాయించారని వినియోగదారులు, రైతులు కొత్త నంబర్లను నమోదు చేసుకోవాలన్నారు.చేర్యాల సబ్ డివిజన్ ఏడీ నంబర్ 8712471335, చేర్యాల టౌన్ ఏఈ 8712471336, చేర్యాల రూరల్ ఏఈ 8712471343, కొమురవెల్లి ఏఈ 8712471356, మద్దూరు ఏఈ 8712471344, ధూళిమిట్ట ఏఈ 8712471357 నంబర్లను అధికారులు కేటాయించినట్లు తెలిపారు. వినియోగదారులు, రైతులు కరెంటు సమస్యలు తలెత్తితే కొత్త నంబర్లకు ఫోన్ చేస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దుచేయాలి

జగదేవ్‌పూర్, మే 20: నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేసి కనీస వేతనం రూ. 26వేలు నిర్ధారించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణమూర్తి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని మంగళవారం తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేశారని, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, కనకమ్మ, కిష్టయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

హుస్నాబాద్ టౌన్, మే 20: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజ సుదర్శనాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒప్పించలేక పోయిందని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీకి బీసీ సంఘాల ప్రతినిధులు, అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పిన సీఎం రేవంత్, నేడు ఆ విషయాన్ని మరిచిపోయారని విమర్శించారు. తక్షణమే స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని సుదర్శనాచారి డిమాండ్ చేశారు.

ఇసుక డంపులు స్వాధీనం

జాలపల్లిలో ఇసుక డంపును చూపుతున్న తహసీల్దార్ మధుసూదన్

మద్దూరు(ధూళిమిట్ట), మే 20: ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ సింహాచలం మధుసూదన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామ శివారులోని పొలాల వద్ద, ఇండ్ల వద్ద దాదాపు 20 ప్రాంతాల్లో 100కు పైగా ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తాము స్వాధీనం చేసుకున్న ఇసుకను ఎవరూ ముట్టకూడదని, ఆ ఇసుక జోలికి వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ రవీందర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

PUBLIC NOTICE

The public in general are here by informed that Sri. Venkatesh Balnarsaiah Goud @ Lingala Venkatesh Goud Son of Balnarsaiah Goud, Resident of Siddipet has approached my client bank i.e., Union Bank of India, Siddipet for sanction and release of loan and offered his property of H.No. 8-2-101/8 area measuring 291-67 Sq. Ya. situated in Sy. No. 1552/AA at Shivajinagar, Siddipet and the same is bounded by East: Building of Sri. Panjala Yellaiah & others, West: Building of Sri. Akula Bikshapathi, North: House of Sri. H. Siddaiah & others and South: 24 Feets Road,